క్లుప్తంగా

పింఛన్ల పంపిణీ

ఒంటిమిట్ట : మండల పరిధిలోని మలకాటుపల్లి క్రాస్ వద్ద గల మదరసాలో శనివారం జామియా నూరుల్లా ఇస్లాం ట్రస్టు అధినేత అబ్దుల్ సుభహాన్ పింఛన్లు పంపిణీ చేశారు. నిరుపేదలు, ఇమామ్‌లు, మౌజామ్‌లకు కులమతాలకు అతీతంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఎక్తా యాంటీ కరపన్ ఆల్ ఇండియా చీఫ్ సెక్రటరీ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

హైందవ శంఖారావం జయప్రదం చేద్దాం

రామాపురం : విజయవాడలో జనవరి 5న జరిగే హైందవ శంఖారావానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లి జయప్రదం చేద్దామని జిల్లా భజరంగ్‌దళ్ సహసం యోజక్ వీరారెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లె విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి దామోదర్‌నాయుడు, అర్చక పురోహిత్ ప్రముఖ్ నాగరాజు, మండల ప్రఖండ ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పరామర్శ

ఒంటిమిట్ట : రాచగుడిపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు దొగ్గల సుబ్బారెడ్డి తల్లి ఎల్లమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఆమె మృతదేహానికి ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు

రాయచోటి అర్బన్ : సైబర్ నేరగాళ్లు, అపరిచితుల బారినపడి మున్సిపల్ సేవలు, పన్నులకు ఫోన్‌పే, గూగుల్‌పేల ద్వారా చెల్లించి మోసపోవద్దని మున్సిపల్ కమిషనర్ వాసుబాబు కోరారు. మున్సిపల్ కార్యాలయంలోనే నేరుగా చెల్లించాలని పేర్కొన్నారు. స్థానికంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. కొంతమంది సైబర్ నేరగాళ్లు, అపరిచితులు పట్టణంలోని వ్యాపారులకు మున్సిపల్ కమిషనర్ పేరుతో ఫోన్ చేసి మీ ట్రేడ్ లైసెన్స్ గడువు ముగిసిందని ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని కోరుతున్నారన్నారు. తమ కార్యాలయ ఉద్యోగులు ఎవరికీ ఫోన్‌లు చేసి ఫోన్‌పే ద్వారా చెల్లించాలని కోరడం లేదన్నారు.

ఉచిత వైద్య శిబిరం

చిన్నమండెం : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో రాయచోటికి చెందిన అగర్వాల్ ఐ హాస్పిటల్ వారు శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వెలుగు సిబ్బందితోపాటు 58 మందికి ఉచితంగా కంటి పరీక్షలను చేశారు. శిబిరంలో ఏపీఎం రెడ్డమ్మ, డాక్టర్లు వీరాంజనేయులు, మహమ్మద్ అఫ్నాన్, సీసీలు అంజనీదేవి, రెడ్డన్న, నాగరాజ, సుధామణి, వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన

రాజంపేట రూరల్ : రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిర్వహించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవి కుమార్, పందికాళ్ల మణి, నాయకులు మల్లికార్జున, సుధీర్, నరసయ్య, మణి పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

సుండుపల్లె : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులతో రైతులకు సాగునీటిని అందించే కాలువ పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు టెక్నికల్ అసిస్టెంట్ రవీంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ అమరావతి తెలిపారు. శనివారం మండలంలోని మాచిరెడ్డిగారిపల్లి గ్రామ పంచాయతీ, మిట్ట బిడికి సమీపంలో, అలాగే పెద్దబిడికి, రెడ్డిచెరువు భాగంలోని పిల్ల కాలువల్లో జరుగుతున్న ఉపాధి పనులను వారు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణం పరిరక్షిద్దాం

రాజంపేట రూరల్ : పర్యావరణాన్ని పరిరక్షిద్దామని హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు పి.వెంకటరమణ తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం కె.జయలక్ష్మి, ఉపాధ్యాయులు ఎ.రమణయ్య, శ్రీవాణి, హెల్పింగ్ హ్యాండ్స్ సమన్వయకర్త పి.శివాజీ, కార్యదర్శి ఎస్.మణి పాల్గొన్నారు.

వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడండి



రైల్వే అధికారులతో మాట్లాడుతున్న నాయకులు

ఓబులవారిపల్లె : అనంతరాజుపేట పంచాయతీ రామాయపాలెం ఎల్‌సీ గేటు నంబరు : 87లో వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడాలని డీఆర్‌యూసీసీ మెంబర్ తల్లెం భరత్ కుమార్‌రెడ్డి రైల్వే అధికారులను కోరారు. శనివారం రైల్వేశాఖ ఏడీఈ హబీబ్ అండర్ బ్రిడ్జిని పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలో నీరు నిల్వ ఉండటంతో గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నమ్మ, ఎంపీటీసీ జనార్దన్ రాజు, మల్లికార్జున, చంద్రయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

వెల్లివిరిసిన సేవా భావం

వైఎస్సార్‌సీపీ శ్రేణుల సేవా భావం వెల్లివిరిసింది. తమ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఊరు, వాడా సంబరాలు చేసుకున్నారు.

- ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- విస్తృతంగా సేవా కార్యక్రమాలు



రాజంపేట టౌన్ : అల్పాహారం వడ్డిస్తున్న ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లి : వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



రైల్వేకోడూరు అర్బన్ : దేవాలయంలో పూజలు చేస్తున్న కొరముట్ల

రాజంపేట టౌన్ : పట్టణంలోని పాతబస్టాండు సర్కిల్‌లో వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డితో కలిసి శనివారం కేక్ కట్ చేశారు. పేదలకు అల్పాహారం వడ్డించారు. తొలుత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు జెనుగు కృష్ణారావుయాదవ్, వివిధ విభాగాల కన్వీనర్లు ఎస్.ఈశ్వరయ్య, శ్రీవాణి, మిర్యాల సురేఖ, పాపినేని విశ్వనాథ్‌రెడ్డి, దండు గోపి, దాసరి పెంచలయ్య, సనిశెట్టి నవీన్‌కుమార్, తంబా సుబ్రమణ్యం, రెడ్డిమాసి రమేష్‌నాయుడు, గోవిందు బాలకృష్ణ, మసూద్, అబ్దుల్ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటం : మండలంలోని భాకరాపేట మూడు రోడ్ల కూడలిలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పరమాత్మసేవా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, కేకులు పంపిణీ చేశారు. వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, జిల్లా రైతు విభాగం కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, మైనార్టీ నాయకులు వల్లిచాన్, ఉపాసి వెంకటరమణారెడ్డి, నాయాబ్‌రసూల్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, ఎంపీటీసీ సభ్యులు శివయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు గోపాలస్వామి, కె.వి.సుబ్బయ్య, మేకపాటి సుబ్బారెడ్డి, క్రిష్ణ చైతన్య, శోభన్‌రెడ్డి, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, శివారెడ్డి, పాలకొండారెడ్డి, చేపూరి ఓబయ్య, ఈశ్వరయ్య, విజయలక్ష్మి, భక్తుడు, దిలీప్, హిదయతుల్లా, కేవీసుబ్బారెడ్డి, ప్రదీప్, ఎంవీ సుబ్బారెడ్డి, గంగిరెడ్డి, టి.వి.సుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందలూరు : స్థానిక బస్టాండ్ కూడలిలో ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. సిద్దవరం గోపిరెడ్డి, అరిగెల సౌమిత్రి, గుండు మల్లికార్జున, ఆకేపాటి జగదీశ్వర్‌రెడ్డి, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, గీతాల నరసింహారెడ్డి, నడివీధి సుధాకర్, అరిగె హరిబాబు, నరసారెడ్డి, అనుదీప్, ఉప సర్పంచ్ ఇబ్బు, ఆనాల మధు, షావల్లి, భాస్కర్ యాదవ్, నాగసుబ్బయ్య, కాకిచంద్ర, బూసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహబూబ్ బాషా, మోడపోతుల సుధ తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అంతకుముందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ కె.సుజాత, ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, కొండమాచుపల్లి సర్పంచ్ ఎం.శివనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకేపాటి శివారెడ్డి, మేకపాటి నందకిషోర్‌రెడ్డి, కె.ఓబుల్‌రెడ్డి, టక్కోలు శివారెడ్డి, సి.శేషారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, గురుమోహన్‌రాజు, జేసీబీ సుబ్బారెడ్డి, మండపంపల్లి మల్లిరెడ్డి, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు అర్బన్ : స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేదలకు చీరలు, పంచెలు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ రామిరెడ్డి ,ధ్వజారెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, మారెళ్ళరాజేశ్వరి, సీహెచ్ రమేష్, మండలనాగేంద్ర, జెడ్పీటీసీ రత్నమ్మ, చెవు శ్రీనివాసులురెడ్డి, అంబటి మురళి, అన్వర్‌బాషా, సిద్దయ్య, ముజీబ్, ఆకేపాటి రంగారెడ్డి, నందాబాల, మల్లి, సుబ్బరామరాజు, బుడుగు శివయ్య, రామచంద్రారెడ్డి, సిద్దూ, సుబ్రమణ్యం, రాజు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రాయచోటి అర్బన్ : రాయచోటిలో మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి కార్యాలయంలో జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, నేతలు బేపారి మహమ్మద్‌ఖాన్, కౌన్సిలర్లు, కొలిమి చాన్‌బాషా, గౌస్‌ఖాన్, సుగవాసి ఈశ్వర్, నరసింహారెడ్డి, శ్యామ్, ఫయాజ్ అహమ్మద్, జానం రవీంద్ర, రియాజ్, జాఫర్‌అలీఖాన్‌తోపాటు నేతలు భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మండలంలోని పెమ్మాడపల్లె గ్రామం గరుగుపల్లెలో వైఎస్‌ఆర్‌సీపీ బీసీ నేత రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

సుండుపల్లె : మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఎర్రపురెడ్డి అజయ్‌రెడ్డి, రామస్వామిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు రహీంబాషా, కో- ఆప్షన్ కలీంబాషా స్వగృహాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణసంచా పేల్చి, భారీ కేక్‌ను కట్ చేశారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, యర్రపురెడ్డి రవీంద్రారెడ్డి, అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రామస్వామిరెడ్డి, జెడ్పీటీసీ ఇస్మాయిల్, మధుసూదన్ రెడ్డి, రెహమాన్‌ఖాన్, ఉప సర్పంచ్ రఫీ, ఎంపీటీసీ నాగేశ్వరరావు, లలిశెట్టి శంకర్, సల్మాన్‌తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరబల్లి : మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, ధర్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మండలంలోని చుట్టుపక్కల 12 గ్రామ పంచాయతీల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అభిమానులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని దిన్నెపాడు గ్రామం దూదేకులపల్లిలో లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. రామాపురం మాజీ మండల అధ్యక్షులు గడికోట ప్రభాకర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

లక్కిరెడ్డిపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, జెడ్పీటీసీ రమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్‌లు వెంకటనారాయణరెడ్డి, సిద్దక నాగిరెడ్డి, రమణయ్య, జనార్దన్‌రెడ్డి, గద్దం కళ్యాణి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శంకర్ నాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కొండా ప్రసాద్‌రెడ్డి, దేవేంద్రరెడ్డి, ఉప సర్పంచ్‌లు రాజారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్‌శెట్టి, మైనార్టీ నాయకులు ఛాన్ బాషా, జాకీర్ ఫరూక్, నబీ, మహమ్మద్‌వలీ, గౌస్‌పీర్, నవాజ్, వైఎస్సార్‌సీపీ నాయకులు రవిరెడ్డి, లాల్లు యాదవ్, బాలకృష్ణారెడ్డి, మల్‌రెడ్డి, రామ నరసింహ యాదవ్, సైమన్, నారాయణరెడ్డి, బండ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, నారద, సంజీవరెడ్డి, దిలీప్ రాజు, రవిఆచారి, పచ్చిపాల ధర్మారెడ్డి, రంగారెడ్డి, తోపురెడ్డి గోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి, వెంకటరాంరెడ్డి, చిన్నప్ప, వాసుదేవరాజు, ఉప్పు శ్రీను, వరప్రసాద్‌రెడ్డి, సభాపతి నాయుడు, ప్రసాద్ యాదవ్, నాసిర్ హుస్సేన్, కదిరి నాగేంద్రబాబు, సుదర్శన్ రాజు, ఇస్మాయిల్, సుబ్బరాయుడు, వాసుదేవుడు, వెంకటరమణ, రమణయ్య పాల్గొన్నారు.

గాలివీడు : పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి విద్యార్థినులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. నూలివీడు మార్గంలో పెట్రోల్‌బంక్ వద్ద ఆవుల నాగభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అరవీడు ఆంజనేయస్వామి ఆలయంలో నాయకుడు కూర్మయగారి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గోపనపల్లెలో సర్పంచ్ కేశవరెడ్డి, గోరాన్ చెరువు పెద్దపల్లెలో వైఎస్సార్‌సీపీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బోరెడ్డిగారిపల్లెలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

చిన్నమండెం : చిన్నమండెంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. మండల ఉపాధ్యక్షుడు ఏజాస్‌అలీఖాన్, జేసీఎస్ మండల కన్వీనర్ చుక్క అంజనప్ప, కోఆప్షన్ మెంబర్ గౌస్‌సాబ్, ఎంపీటీసీలు శ్యామ్, శ్రీరాములు, రమణ, సర్పంచులు మునల్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, రామమూర్తి, అఫ్రోజ్, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు రమణ, సజాద్, బురాన్‌ఖాన్, జహీర్‌ఖాన్, యహియాఖాన్, సీతాపతిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్‌బాబు, జయశంకర్‌రెడ్డి, సాయిపీర్, రమణారెడ్డి, మల్లి, నరేష్‌నాయుడు, జేసీపీ సత్యం, వెంకట్రామిరెడ్డి, ధనుష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కిరణ్, నాగేశ్వర్, మహేంద్ర పాల్గొన్నారు.

సంబేపల్లె : మండల పరిధిలోని దేవపట్ల ఆవులవాండ్లపల్లెలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వి.వి. ప్రతాప్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులు, అనాథలకు దుస్తులు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు టంగుటూరు కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ గూడూరు గౌరీశంకర్‌రాజు, సర్పంచ్‌లు ఎన్‌పీ జయపాల్‌రెడ్డి, నరేంద్రవర్మ, జరుగు నారాయణరెడ్డి, పోలి పాపిరెడ్డి, ఆళ్ల ఈశ్వరయ్య, డీఆర్‌యూసీసీయా మెంబర్ తల్లెంభరత్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిచ్చన్న, నాయకులు పసుపులేటి సుబ్బరాయుడు, గంగిరెడ్డి, అంబికా, రవి, మారే సుకుమార్, సురేందర్ రాజు, తుంగ గంగాధర్‌రెడ్డి, పాముూరు దీపక్‌రెడ్డి, ఎంపీటీసీ రమేష్ రాజు, మాజీ కో-ఆప్షన్ మెంబర్ షేక్ మౌలానా, దేశయ్య, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని మర్రిమాను వద్ద సర్పంచ్ జయపాల్‌రెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేట : మండల కేంద్రంలోని కడప-చెన్నై జాతీయ రహదారిపై వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముస్తాక్, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, కుమార్‌రెడ్డి, రామనాథం, బీకే మణి, సుదర్శన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సిద్ద రాజశేఖర్‌రెడ్డి, నళిని కుమార్‌రెడ్డి, రంగారెడ్డి, జీఎం వెంకటసుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, బోగా పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరు : పెనగలూరులోని వైఎస్సార్ సర్కిల్‌లో 25 కేజీల కేక్‌ను వైఎస్సార్‌సీపీ యూత్ సభ్యులు కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకొన్నారు. మండలంలోని నల్లపరెడ్డిపల్లి గ్రామం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పుల్లారెడ్డి, సింగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ గుండ్లూరు శివ, తలమంచి ప్రసన్న కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ముస్తఫా, వైఎస్సార్‌సీపీ యూత్ సభ్యులు, సానారెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బిరెడ్డి, నాగ సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామాపురం : మండల పరిధి జగనన్న కాలనీలో పేదలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.



నందలూరులో..



వీరబల్లిలో..



లక్కిరెడ్డిపల్లి : వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..



గాలివీడులో..



సంబేపల్లెలో..



చిన్నమండెం : వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి



ఒంటిమిట్ట : వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఓబులవారిపల్లె మర్రిమాను వద్ద..



ఓబులవారిపల్లె : వృద్ధాశ్రమంలో..



పెనగలూరులో..



రామాపురం జగనన్న కాలనీలో..



సిద్దవటం మండలం భాకరాపేట వద్ద..



పెనగలూరు మండలం నల్లపరెడ్డిపల్లెలో..



పుల్లంపేటలో..

ఇంటి స్థలాలు, భూములు ఇవ్వాలి

ఓబులవారిపల్లె : వైకోట గ్రామంలో ఇళ్లు, భూములు లేని నిరుపేదలకు వెంటనే ఇంటిస్థలాలు, భూములు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెవెన్యూ సదస్సులో అధికారులను కోరారు. శనివారం వైకోట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పందుగోల మణి మాట్లాడుతూ దాదాపు 200 కుటుంబాలు ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములు లేక సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారని, వారందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 1000 ఎకరాల వ్యవసాయ భూములకు దారులు లేక గొడవలు జరుగుతున్నాయని, ఈ విషయం పరిష్కరించాలని, లలాగే గ్రామస్తులు భూములు సాగు చేసుకునేందుకు వెళితే రెవెన్యూ అధికారులు అడ్డుపడుతున్నారని, ఈ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని బీకేఎంయూ తరఫున తహసీల్దార్ శ్రీధర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీకేఎంయూ రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యదర్శి ఎం.జయరామయ్య, మండల అధ్యక్షులు మల్లిక, వెంకటరమణ, కుమ్మిది వెంకటరమణ, నాయకులు కటారి గోపాల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె : సుండుపల్లె-2 గ్రామ సచివాలయంలో గ్రామ రెవెన్యూ సదస్సును మండల ప్రత్యేక నోడల్ అధికారి జయరాముడు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ రెడ్డన్న మాట్లాడుతూ గ్రామ సభలో 81 అర్జీలు వచ్చాయని తెలిపారు. జల వనరులశాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర నాయక్, మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, ఏఎస్‌ఐ బ్రహ్మం, కానిస్టేబుల్ వెంకటేష్ నాయక్, వీఆర్‌ఓ రమణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

గాలివీడు : గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గాలివీడులో రవిచంద్ర సీనియర్ సెకండరీ స్కూల్(సీబీఎస్‌ఈ), గౌతమ్ పాఠశాలల యాజమాన్యం షింటో ఇమ్మునియ్యల్, సైజు థామస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, మండల విద్యాధికారి పిల్లి నాగరాజు, మోడల్ స్కూల్ మ్యాథ్స్ లెక్చరర్ ఎం.ఎస్.రాజు, ప్రిన్సిపల్‌లు లీజా జాయ్, లిక్షన్ పాల్, వైస్ ప్రిన్సిపల్ గరడప్ప, గణిత ఉపాధ్యాయులు రమేష్ బాబు, స్వాతి, యూసుఫ్, హేమలత, కుసుమ పాల్గొన్నారు.

చిన్నమండెం : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ నరసింహులు, ఎస్ఎస్ఎస్ పీఈటీ నవీన్‌కుమార్, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

రాజంపేట రూరల్ : స్థానిక రాజు హైస్కూల్‌లో గణిత పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. రాజు హైస్కూల్ సీఈఓ జి.రఘురామరాజు, హెడ్ మాస్టర్ వి.మోహన్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఎండీ హబీబ్, గణిత ఉపాధ్యాయులు బాలగంగాధర్ నాయుడు, అంకయ్య, జయప్రకాష్, వెంకటేష్, లక్ష్మి, సునీల్‌కుమార్‌రెడ్డి, సుప్రియ పాల్గొన్నారు.

పుల్లంపేట : టి.కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యాధికారి చక్రాధర్ రాజు, పాఠశాల చైర్మన్ పి.నాగేశ్వర్, కో-ఆప్షన్ మెంబర్ చంద్రశేఖర్ నాయుడు, ప్రధానోపాధ్యాయురాలు ఎం.భవిత, ఉపాధ్యాయులు శామీర్ హుస్సేన్, గిరిధర్ పాల్గొన్నారు.

నీటి సౌకర్యం ఏర్పాటు

పెనగలూరు : మండలంలోని సింగారెడ్డిపల్లి పంచాయతీ, కంబాలకుంట హౌసింగ్ లేఅవుట్‌లో నీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఎంపీడీఓ విజయారావు, హౌసింగ్ ఏఈ హరిప్రసాద్ తెలిపారు. శనివారం వారు లే అవుట్‌ను సందర్శించారు. పక్కా గృహాలను వెంటనే పూర్తి చేసినట్లయితే బిల్లులు ఆలస్యం లేకుండా అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

నందలూరు : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల శ్రీరామ్ ప్రజా వైద్యశాల, స్కానింగ్ సెంటర్‌లో ఆదివారం ఉచిత మెగా సంతాన సాఫల్యత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ అరిగె రాంప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని చుట్టు ప్రక్కల ప్రాంతాలలో సంతానం లేక బాధపడుతున్న ప్రజలకు ఇది చక్కటి అవకాశమన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

లక్కిరెడ్డిపల్లి : అన్నమయ్య జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఐదు రోజుల శిక్షణలో భాగంగా లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల ఈడిగపల్లెలో శనివారం ప్రకృతి వ్యవసాయంపై పవన్ కుమార్ అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. మద్దిరేవుల గ్రామ సర్పంచ్ చంద్రమ్మ, ఎస్ఎఫ్ఏ, ఎంటీ, ఎల్-1, ఎల్-2, ఎల్-3లు, రైతులు పాల్గొన్నారు.

చిన్నమండెం : మండల పరిధిలోని మల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రకృతి సేద్యం, లైంగిక సమానత్వంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి సేద్యం మండల టీం లీడర్ చందురెడ్డి, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాసులు, మార్కెటింగ్ ప్రమోటర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు టీవీ రమణయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు రామచంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

రాజంపేట టౌన్ : ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్వీ రమణరాజు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ పురుషోత్తం తెలిపారు. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, స్థానిక పిరమిడ్ ధ్యాన కేంద్రంలో విద్యార్థులతో కలిసి ధ్యానం చేశారు. సరస్వతి పిరమిడ్ స్పిరుచువల్ సొసైటీ ప్రతినిధులు మద్దిపట్ల ఆంజనేయులు నాయుడు, నాగరాజు, అన్నపూర్ణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడీ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మిషన్ హార్ట్ ఫుల్‌నెస్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. హార్ట్‌ఫుల్ నెస్ ట్రైనర్ ప్రతిభారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయచోటి (జగదాంబసెంటర్) : రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ధ్యానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామచంద్ర మిషన్‌కు చెందిన గ్రంధే సత్యకుమారి, గ్రంధే మనోజ్‌కుమార్, ప్రిన్సిపల్ శివశంకర్, ఈఈఈ విభాగం హెచ్‌ఓడీ ఇందిరా ప్రియదర్శిని, ఈసీఈ విభాగం పీహెచ్‌డీ మధుసూధన్‌రెడ్డి, జనరల్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ శోభారాణి, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగూర్ షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



నాగూర్‌లో కేక్ కట్ చేస్తున్న రాయచోటి మున్సిపల్ చైర్మన్, నాయకులు



రాయచోటిలోని మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కార్యాలయంలో..

రాయచోటి : వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా తమిళనాడులోని నగూర్ దర్గాలో రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శనివారం నాగూర్ దర్గా దర్శనంలో భాగంగా మాజీ సీఎం పుట్టిన రోజున ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు.

ప్రార్థనల అనంతరం స్థానిక మైనార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ ప్రార్థనలో వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు జాకీర్ హుస్సేన్, రియాజుర్ రెహమాన్, నవాజ్ అలీ, వైఎస్‌ఆర్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

- రాయచోటి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొలిమి హరుణ్ బాషా ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాయచోటిలోని మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కార్యాలయ భవనంలో శనివారం రాత్రి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన నాయకులు పాల్గొన్నారు.